# రానున్నవాడు

ఆయన సిలువ వేయబడకముందు ప్రభువైన యేసు తన శిష్యులతో యిలా అన్నారు, "... మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధ పరచినయెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరలవచ్చి నా యొద్ద ఉండుటకు మిమ్మును తీసికొని పోవుదును" (యోహాను 14:2, 3). ఆయన ఆరోహణమైన వెంటనే, యిద్దరు దేవదూతలు ("తెల్లని వస్త్రములను ధరించిన యిద్దరు మనుష్యులు") ప్రభువు యొక్క అపొస్తలులకు ప్రత్యక్షమై, " – గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీయొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి" (అపొ. 1:11).

## ఆయన రెండవ రాకడను గూర్చిన తప్పుడు భావాలు

రెండవ రాకడ నిశ్చయమైన వాస్తవమైయున్నా, ఎక్కువగా ఎదురు చూడబడే ఈ సంఘటన విషయంలో అనేక తప్పులు ఉపదేశించబడుతునే ఉన్నాయి. ప్రభువు యొక్క రాకడను గూర్చిన బైబిలు ఉపదేశాలకు సంబంధంలేని ఊహలతో కలతపడకుండునట్లు ప్రతి క్రైస్తవుడు బైబిలు ఉపదేశాలను గ్రహించవలసి యుంటుంది.[1]

### "ఆయన వచ్చియే ఉన్నాడు"

ప్రభువు అప్పుడే వచ్చి యున్నాడనే తప్పును పౌలు తీవ్రంగా వ్యతిరేకించాడు:

> సహోదరులారా, ప్రభువు దినమిప్పుడే వచ్చి యున్నట్టుగా ఆత్మవలననైనను, మాటవలననైనను, మా యొద్దనుండి వచ్చినదని చెప్పిన పత్రికవలననైనను, ఎవడైనను చెప్పినయెడల మీరు త్వరపడి చంచల మనస్కులు కాకుండవలెననియు, బెదరకుండ వలెననియు, మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడను బట్టియు, మనము ఆయన యొద్ద కూడుకొనుటను బట్టియు, మిమ్మును వేడుకొనుచున్నాను (2 థెస్స. 2:1, 2).

ప్రభువు దినము "సమీపంగా ఉండింది" (KJV) లేక "సమీపంగా ఉంది" (ASV) అని కాదు, కాని క్రీ.శ. 51లో రెండవ థెస్సలొనీకయుల పత్రిక వ్రాయబడే సమయానికి ఆయన వచ్చియే ఉన్నట్టు కొందరు మాట్లాడుకొంటున్నారట.

ఈ తప్పును వర్ణించే దైవ ప్రేరేపితమైన మాటకు అక్షరార్థం ప్రభువు దినం "లోనికి వచ్చి నిలిచింది" అనేది, అయితే "వచ్చియున్నది" అని సరళంగా (NASB; RSVలు) తర్జుమా చేశాయి. అదే పదం 1 కొరింథీ. 3:22 మరియు రోమా 8:38లో "ఉన్నవి"

అని తర్జుమా చేయబడింది. ఈ విధంగా, 2 థెస్స. 2:2లో ప్రభువు దినం అక్కడే ఉందని అప్పటికే వాస్తవమైనట్టు ఎవడో అన్నాడట.

ప్రభువు దినం అప్పటికే వాస్తవమైనట్టు మొదటి శతాబ్దంలో చెప్పినవారు, ఆ మహా దినం ప్రభువు ఆకాశంలో కనబడే రూపంగా ప్రత్యక్షమౌతాడన్న వాస్తవంతో కూడిందన్న సంగతిని ఎరుగరు (అపొ. 1:9-11). ప్రభువు దినానికి ముందు జరుగవలసిన మత భ్రష్టత్వం విషయం కూడా వారు ఎరుగరు (2 థెస్స. 2:3).

### "ఆయన త్వరగా వచ్చుచున్నాడు"

ప్రభువు యొక్క రాకడ విషయంలో థెస్సలొనీకయుల రెండవ దోషము ఏమంటే, క్రీస్తు తిరిగి రావడం సమీపింపనున్నది, ముందుకు వచ్చింది, భయపెడుతుంది అని భావించడమే. "ప్రస్తుతపు వాస్తవమనే" దోషాన్ని తప్పని రుజువు చేయడానికిగాను, రెండవ రాకడకు ముందు ఏమి జరుగవలసియుందో పౌలు పలికాడు. క్రీ.శ. 51లో ప్రభువు రాకడ రాలేదనడానికి అనేక సంఘటనలు సంబంధం కలిగియున్నాయి (2 థెస్స. 2:1-12 చూడు). క్రీ.శ. 51నుండి గొప్ప భ్రష్టత్వము పరిణామం చెందుకొంటూ వస్తుంది, భ్రష్టత్వం ప్రభువు దినంవరకు నిలిచే ఉంటుంది (2 థెస్స. 2:8). కావున, ప్రభువు దినం నిర్దిష్టమైన కాలంలో వస్తుందనేది ఎవడును చెప్పలేదు. ఆ దినము దొంగ వచ్చినట్టు వచ్చును (1 థెస్స. 5:1, 2); అంటే, అది ఎదురు చూడనట్టు తటాలున వస్తుందని చెప్పు. ఈ కారణాన్ని బట్టి, ప్రభువు దినం వెంటనే వస్తున్నదని ఎవడో ఒకడు బోధించినప్పుడు, ఆయన ఆ తరంలో రాడు అనడానికి అదే గట్టి రుజువైయుండవచ్చు. ఎందుకంటే, "ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి మాత్రమే (ఎరుగును) గాని, ఏ మనుష్యుడైనను పరలోకమందలి దూతలైనను కుమారుడైనను ఎరుగరు" అని ప్రభువే అన్నారు (మత్తయి 24:36); "మీరనుకొనని గడియలో మనుష్య కుమారుడు వచ్చును" అని కూడా ఆయన సూచించాడు (మత్తయి 24:44).

### "ఆయన వచ్చునప్పుడు పౌలు సజీవంగా ఉండనెదురు చూచాడు"

ప్రభువు తిరిగి వచ్చునప్పుడు పౌలు సజీవంగా ఉండ ఆశించాడని కొందరి భావనయై ఉంది. వారు ఇలా తలంచడానికి కారణమేమంటే, 1 థెస్స. 4:15లో పౌలు తన్ను ఉత్తమ పురుషలో పెట్టుకొని మాట్లాడాడు. అదే తార్కిక వాదనను బట్టి, ప్రభువు వచ్చేటప్పటికి పౌలు చనిపోయాడని తీర్మానానికి రావచ్చు, ఎలాగంటే 1 కొరింథీ. 6:14 మరియు 2 కొరింథీ. 4:14ల్లో మృతులలోనుండి లేచినవారిని గూర్చి మాట్లాడేటప్పుడు తనను ఉత్తమ పురుషలో పెట్టుకొని మాట్లాడాడు.

వాస్తవంగా, పౌలు తన వ్యక్తిగతమైన పరిస్థితిని ప్రత్యేకించి చర్చించలేదు. ఏదియెలాగున్నా, భ్రష్టత్వము క్రమంగా ఎలా వృద్ధి చెందబోతుందో అనే విషయాన్ని గూర్చి అతడు మాట్లాడాడు. ఆ మత భ్రష్టత్వము నిర్ణయింపబడని కాల పరిమాణంలో తన అత్యధికమైన అధికారానికి వృద్ధి చెందేవరకు కట్టుబాటులో ఉంచబడుతుంది. ఇది

ఎరిగిన పౌలు ప్రభువు వచ్చేవరకు జీవించి యుంటానని అతను ఎదురు చూడలేదు.

**"ప్రభువు యొక్క రాకడ రెండు అంచెలుగా ఉంటుంది"**

ప్రభువు రాకడను గూర్చిన నాల్గవ తప్పుడు భావన – ఏడేండ్ల వ్యత్యాసంలో రాకడ నేడు రెండు దృశ్యమైన రాకడలుగా సంభవిస్తుందని కొందరు చెప్పుతున్నారు. అంటే, ప్రభువు తన పరిశుద్ధులకొరకు తన *parousia*[2] లో వచ్చి మృతులను లేపుకొని, సజీవులైన వారిని మార్చుకొని వెళ్లతాడని, ఏండేండ్ల తరువాత ఆయన మరల తన *epiphaneia*లో ప్రత్యక్షమౌతాడని అంటారు. ఈ తప్పుడు సిద్ధాంతం ప్రకారం, ఈ రెండు రాకడల మధ్యగల ఏడేండ్ల కాలంలో, తన పరిశుద్ధులు ఆనంద పరవశం rapture[3]లో మేఘ మండలంలో ఉంటారని, ఆ కాలమందు భూలోకంలో శ్రమలు కలుగుతాయట. ఈ ఏడేండ్ల చివరిలో, ప్రభువు తన *epiphaneia*లో భూలోకానికి తిరిగి వచ్చి వెయ్యేండ్ల పరిపాలన చేస్తాడని, దాని తరువాత ఆయన దుష్టులైన మృతులను లేపుతాడని ఈ తప్పుడు సిద్ధాంతం అంటుంది.

అసలైన పదాలలో ఈ సిద్ధాంతానికి సపోర్టు వెదకడం జరిగింది. పరిశుద్ధాత్మ ప్రత్యేకించి రెండు పదాలను *parousia* మరియు *epiphaneia* ప్రభువు రెండవ రాకడయొక్క రెండు అంచెలను వర్ణించడానికి వినియోగించినట్టు వారు అంటారు. ఏది యెలాగున్నా, *parousia* అనే పదం మానవుల రాక సందర్భంగా వినియోగించబడింది (2 కొరింథీ. 7:6), పాప పురుషుని రాకను సూచించింది (2 థెస్స. 2:9), బేత్లెహేముకు ప్రభువు తొలిగా అవతరించిన దానితోపాటు (2 పేతురు 1:16), లోకాంతమందు ప్రభువు యొక్క రెండవ రాకడను కూడా సూచించింది (1 కొరింథీ. 15:23). అందువలన, *parousia* అనే పదం తప్పుగా చెప్పబడుతున్న రెండవ రాకడలోని తొలి భాగాన్ని ప్రత్యేకించి వర్ణించడానికే ప్రేరేపింపబడినట్టు స్పష్టంగా స్థిరపరచ వీలుండదు, కుదరదు.

అలాగే, *epiphaneia* అనే పదం ప్రభువు బేత్లెహేమునకు తొలిసారి అవతరించిన దానికి (2 తిమోతి 1:10) లోకాంతమందు ఆయన రెండవ రాకడకు కూడా ఉపయోగించబడింది (1 తిమోతి 6:14). అందునుబట్టి, అబద్ధంగా చెప్పబడిన రెండవ రాకడలోని రెండవ భాగాన్ని వర్ణించడానికి ప్రత్యేకించి *epiphaneia* అనే పదం ప్రేరేపింపబడింది అనడం తప్పు.

దానికి తోడు, *parousia* దగ్గర, ప్రభువు తన పరిశుద్ధులకొరకు వస్తాడని తప్పుడు సిద్ధాంతం అంటుంటే, అప్పుడు ఆయన తన పరిశుద్ధులతో వస్తాడని లేఖనం అంటుంది (1 థెస్స. 3:13; 4:14). ఈ సందర్భంలో ప్రభువుతో వచ్చే పరిశుద్ధులు (Gk.: *hagioi*, "పరిశుద్ధ పరివారము") దేవదూతలు (2 థెస్స. 1:7; యూదా 14), లేదా నిద్రించియున్న పరిశుద్ధుల ఆత్మలు మహిమ దేహాలు ధరించుకొనడానికి వచ్చేవై ఉండవచ్చు. వారు దూతలు గాని, మృతులైయున్న దేవుని పిల్లల ఆత్మలు కాని, వారి రాక ప్రత్యేకించి *parousia*నుండి వేరు చేయబడిన ప్రత్యేకమైన *epiphaneia* సమయములో అనే ఉపదేశము లేదు.

“క్రీస్తునందు మృతులైన వారు” అని చెప్పబడింది. తప్పుగా సిద్ధాంతీకరించబడినట్టు, 1 థెస్స. 4:16లో క్రీస్తు వెలుపల ఉన్న వారితో పోల్చి తారతమ్యాన్ని తెలుప నుద్దేశింప బడలేదు. అయితే, క్రీస్తునందుండి బ్రతికి యున్నవారితో, క్రీస్తులో ఉండి మృతులైనవారితో పోల్చి తారతమ్యాన్ని పౌలు తెలుపుతున్నాడు (1 థెస్స. 4:15). ఈ సందర్భంలో, పౌలు కేవలం క్రైస్తవులను గూర్చి మాత్రమే చర్చిస్తున్నాడు. బ్రతికియున్న క్రైస్తవులు, మృతులైన క్రైస్తవులకంటె ముందుగా ప్రభువుతో కలిసికోరు. 1 థెస్సలొనీక 4లోని చర్చ క్రీస్తులో లేని చచ్చినవారికి గాని బ్రతికిన వారికి గాని సంబంధించింది కాదు. వారిని ఆ చర్చలోనికి తేనేలేదు

*Parousia* అనే పదం (1 థెస్స. 2:19; 3:13; 4:15; 5:23; 2 థెస్స. 2:1, 8) “ప్రక్కనే ఉండుట” అనే అర్థమిచ్చే సంయుక్త పదమై యుంది. “ప్రసన్నత” అనేది సరియైన తర్జుమా (ఫిలిప్పీ. 2:12; 2 కొరింథీ. 10:10). అక్కడ ఉండడానికి రాకయే అవసరమైతే, అప్పుడు *parousia* అంటే, “రాక,” “వచ్చుట,” “అవతరణ” అని అర్థం. తీతు పౌలునొద్దకు రావడాన్ని *parousia* అని పిలువబడింది (2 కొరింథీ. 7:6). పాప పురుషుని యొక్క రాక *parousia* అని పిలువబడింది (2 థెస్స. 2:9). ప్రభువైన యేసు బేత్లెహేముకు అరుదెంచడాన్ని (1 పేతురు 1:16) మరియు లోకాంతమందు ఆయన రాకను (1 కొరింథీ. 15:23) *parousia* గానే సూచింపబడ్డాయి.

## రెండవ రాకడ యొక్క విశేష లక్షణాలు

**ముందు అవసరత**

రెండవ రాకడ యొక్క ముందు అవసరతగా, అప్పటికే ఉనికిలోనికి వచ్చిన అక్రమం పెదగాలి అని పౌలు స్థిరపరచాడు. పౌలు రచన కాలంలో ధర్మ విరోధ సంబంధమైన క్రియ పని చేస్తున్నా అది అడ్డగింపబడుతుంది. అయితే అది ప్రభువు యొక్క ఆగమన ప్రత్యక్షతచేత నశింపజేయబడేవరకు అది పెద్ద ఎత్తునే వృద్ధి చెందుతుంది (2 థెస్స. 2:1-12).

ధర్మ విరోధ సంబంధమైన మర్మము, పాప పురుషుడు పౌలు కాలం నాటికే పని చేస్తున్నాడు. 1 యోహాను 2:18లో క్రీస్తు విరోధులుగా ప్రస్తావించబడిన వారిలో కొందరు అప్పటికే వచ్చియుంటారు. క్రీస్తు విరోధి యొక్క అనేక గుణగణాలు 2 థెస్స. 2లోని మొండి భ్రష్టత్వములో వర్ణించబడ్డాయి. క్రీస్తు ప్రభువు నీతి స్వరూపియై ఉండగా, వాడు పాపం యొక్క స్వరూపం, పాప పురుషుడు. క్రీస్తు జీవాధిపతియై ఉండగా, వాడు నాశన పాత్రుడైయున్నాడు (అపొ. 3:15). ప్రభువు దేవుని చిత్తానికి తన్ను తాను లోబరచుకొని యుండగా, వాడు దేవుని ఎదిరిస్తాడు.

అటు పాప పురుషుడును, నీతి స్వరూపుడునగు ప్రభువును మర్మము కలిగియున్నట్టు వర్ణింపబడవచ్చు (2 థెస్స. 2:6–8; 1 తిమోతి 3:16), అద్భుతాలు చేయవచ్చు (2 థెస్స. 2:9; యోహాను 5:19, 20), *parousia* కలిగియుండవచ్చు (2 థెస్స. 2:8, 9). ఏదియెలాగున్నా, పాప పురుషుడు మాత్రం ప్రభువు ఆగమన *(parousia)* ప్రకాశం ఎదుట నిలువలేనివాడై, నాశనం చేయబడతాడు.

నాశనకరమగు ఈ పాప పురుషునికి అనేక గుర్తింపులు సూచింపబడ్డాయి; అనేకులు నీరో పేరు చెప్పారు. క్రీ.శ. 68లో అతడు చనిపోయినప్పుడు, పౌలు ప్రవచనంలోని ధర్మ విరోధ సంబంధి అతడేనన్న భావనను వదులుకోడానికి కొందరు నిరాకరించారు. అతడు పునర్జీవుడై క్రైస్తవులను హింసించడంలో కొనసాగుతాడనే "Nero Redivivus" కట్టుకథ లేచింది. దానికి భిన్నంగా, నీరోయు అతని వెంట వచ్చిన కాలిగుల (యెరూషలేము దేవాలయంలో తన విగ్రహాన్ని నిలిపినవాడు), అయోగ్యులుగా ఎంచబడ్డారు ఎందుకంటే ప్రభువు వచ్చేవరకు వారు అధికారంలో బ్రతికియుండలేదని. ప్రభువు ఆగమనంలో నశింపజేయబడేవరకు ధర్మ విరోధం పౌలుచే ప్రవచింపబడినట్టు నిలిచియుండాలి. అలా పేర్కొనబడిన యితరులు కూడా జాబితాలోనుండి తొలిగింపబడ్డారు. దానికి ఒకే కారణం ప్రభువు వచ్చేవరకు వారు అధికారంలో లేకపోవడమే.

పాప పురుషుని అడ్డగించే ఏజెన్సీ విషయం కూడా పలురకాలుగా చెప్పబడింది. అలా అడ్డగించేవాడు పౌలేయని కొందరు అభిప్రాయపడ్డారు. ఇతరులు అపొస్తలుల నందరిని దానిలో చేర్చారు. పోపు యొక్క అధికారం విస్తరింపకుండ అడ్డగించింది జర్మనీ ప్రభుత్వం లేక రోమా ప్రభుత్వమని 2 థెస్స. 2:7ను కొందరు వ్యాఖ్యానించారు. క్రీ.శ. 476లో రోమా ప్రభుత్వం కూలిపోయిన తరువాత, రోమా బిషప్పులు అధికారపు ఆకలిలో నిమగ్నులయ్యారు. రెండవ శతాబ్దంలో టెర్టూలియన్ అడ్డగించు వానిని యిలా వ్యాఖ్యానించాడు: "రోమా దేశం కాకుండ అడ్డగించేవారెవరున్నారు? …"[4] అతడు ఇంకను యిలా అన్నాడు,

> ఇంకొకటి కూడా ఉంది మరియు చక్రవర్తుల పక్షంగా ప్రార్థించవలసిన గొప్ప అవసరం మనకుంది; … భూమియందతటిమీద మోపబడిన బలమైన తీవ్ర అఘాతము మనకు తెలుసు – వాస్తవంగా, రోమా సామ్రాజ్యపు ఉనికి రాబోవు ఆపదలను గూర్చి హెచ్చరించుచు, భీతిచెందే దుఃఖాల వేగాన్ని తగ్గిస్తుంది.[5]

గుర్తింపబడని అడ్డగించేవాడు తీసివేయబడిన తరువాత, నాశనకరమగు పాప పురుషుడు అధికారం పొందాలి. అతని అధికారం క్రీస్తు ప్రభువు యొక్క రాకడవరకు కొనసాగింపబడేదిలా ఉంది, అప్పుడు వాడు నాశనం చేయబడతాడు (2 థెస్స. 2:8).

## నిరపరాధులైన క్రైస్తవులు

ప్రభువు దినాన ఆయన పని యావత్తు నాశనకరమైనది కాదు. అందులో ఆనందదాయకమైన ఒకే విషయం పరిశుద్ధులను అన్ని యుగములలోను విమోచింప బడినవారికి ఆయన ఆహ్వానం యిస్తాడు. విమోచింపబడినవారిలో థెస్సలొనీకలోని

క్రైస్తవులు కూడా కలిసియుండాలని పౌలు కోరాడు. వారు “సంపూర్ణంగా” పరిశుద్ధపరచబడాలని అతడు ప్రార్థించాడు. “మీ ఆత్మయు, జీవమును, శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక” (1 థెస్స. 5:23) అని అతడు కోరాడు. ఏది సరియైనదో దానికి తమ్మును తాము సమర్పించుకోవాలని అతడు తనతోటి క్రైస్తవులను కోరాడు; నిందారహితులైయుండి ఆ విధంగానైనా చనిపోవాలి, లేదా ప్రభువు వచ్చేటప్పటికి అలాగే ఉండాలని అతడు కోరాడు.

**మారినవారు కిరీటాలుగా**

ప్రభువు రాకడకొరకు పౌలు ఎదురు చూచాడు, మిగతా కారణాలలో, తనకు అతి ప్రియమైన వారుగానున్న థెస్సలొనీకయులను అప్పుడు అతడు చూస్తాడు. విగ్రహములను విడిచి జీవముగలవాడును సత్యవంతుడునైన దేవుని యొద్దకు మరలిన జనులను తాను చూస్తాడన్న ఆనందము, జ్ఞానముతో అతని నిరీక్షణ నింపబడింది. ఒలింపిక్ క్రీడల విజేత పూలహారాన్ని బహుమానంగా పొందినట్టు, ప్రభువు దినమున తనకు మహిమ కిరీటము థెస్సలొనీకయులేనని పౌలు చెప్పాడు (1 థెస్స. 2:19).

మార్పు చెందినవారే కిరీటాలుగా రూపొందుతారు అనే 1 థెస్స. 2:19 యొక్క ప్రాధాన్యత అలా మార్పు చెందినవారు ఎవరైయుంటారో పౌలు ఎరుగగలడనే ఊహమీద ఆధారపడినట్టు కన్పిస్తుంది. సమాధుల అనంతరం వ్యక్తిగతమైన గుర్తింపు ఉంటుందనేది బైబిలు భావన. ఒకని శరీరం తిరిగి రాకపోగా, జ్ఞాపకం చేసికోగల శక్తి ఉంటుంది.

**దేవుని ఉగ్రత**

విమోచింపబడినవారి ఆనందము, సంతోషముతోపాటు, దుష్టుల మీదను, అవిధేయుల మీదను దేవుని ఉగ్రత అనే దానినుండి క్రీస్తు రెండవ రాకడను వేరు చేయడం అసాధ్యం (1 థెస్స. 1:10; 4:6; 5:3; 2 థెస్స. 1:8, 9; 2:8). జారత్వాన్ని గూర్చి సంఘ సభ్యులు హెచ్చరింపబడ్డారు. ఆలాటి దుష్టత్వాన్ని జరిగించేవారందరికి ప్రభువు ప్రతిదండన చేస్తాడు. ప్రభువు లెక్క అడగడని తలంచేవారు, గర్భిణీ స్త్రీకి ప్రసవ వేదన వచ్చునట్టు హటాత్తుగా నాశనం పొందడానికి మేల్కొంటారు, తప్పించుకొనే మార్గం ఉండదు. సువార్తకు లోబడనివారిని నిత్య నాశనం దర్శించును.

“నాశనం” అనే మాట అక్షరార్థంగా తీసికోకూడదు. ఆ పాపులు నిజంగానే లయపరచబడితే, అంటే లేకుండ చేయబడితే, వారి శిక్ష శాశ్వతమయ్యింది కాదు, అది నిలిచిపోతుందన్న మాట. తత్ ఫలితంగా, 2 థెస్స. 1:7-10లో వారు నిత్య “నాశనమను” దండన పొందుతారు అంటే, శ్రమయు వేదనయు పొందుతారని. దానికి గురియైన వారు నిత్యము దీన్ని అనుభవిస్తారు.

“మరణం” అంటే, ఎడబాటు అనే దానిలో కొంత సత్యముంది. వాస్తవంగా, మరణము అంటే జీవము లేకపోవడమైయుంది. దానికి లోనైనవారు దేవుని సముఖమునుండి

పారద్రోలబడి, మరణము అని పిలువడానికి తగిన వేదన నిత్య అగ్నిలో అనుభవిస్తారు. ("రెండవ మరణము"; ప్రకటన 20:14), అయితే అక్షరార్థంగా అది మరణం కాదు. దానికి గురియైన వాడు ఎన్నటికి బ్రతికే ఉంటాడు. (ప్రకటన 9:6లో వారివలె) నరక యాతననుండి విముక్తి పొందడానికి నిజంగానే వారు కోరుకోవచ్చునేమో గాని, మరణం వారి యొద్దనుండి పారిపోతుంది.

---

సూచనలు

[1]లోతుగా చదవడానికి "False Teachings About Jesus' Return," అనే ట్రూత్ ఫర్ టుడే (జనవరి 1998) ఆంగ్ల సంచికలో ఓవెన్ ఓల్‌బ్రిట్ఛ్ యొక్క పాఠాన్ని చదువు. [2]ప్రభువు కన్పించేలా వచ్చిన వాటిని తబ్బిబ్బుగా ఆలోచింపకూడదు – ఆయన జననమప్పుడు, మరియు ఆయన రెండవ రాకడలో – దృశ్యముకాని "రాకలున్నాయా": (1) సంఘము స్థాపింపబడినప్పుడు (మత్తయి 10:23; 16:28 చూడు); (2) యెరూషలేము నాశనమప్పుడు (1 పేతురు 4:7; యాకోబు 5:7; మత్తయి 26:64 చూడు); మరియు (3) ప్రతి క్రైస్తవుని యొద్దకు (యోహాను 14:23; ఫిలిప్పీ. 4:5). రెండవ మారు ప్రత్యక్షంగా వచ్చే ప్రభువు రాకను "రెండవ రాకడ" అని అంటారు. ఆయన *parousia* అనబడేదానితో పాటు, ఈ భవిష్యత్ సంఘటన *apokalupsis* ("ప్రకటన"; 2 థెస్స. 1:7–10; 1 పేతురు 1:3–13); ఆయన *epiphaneia* ("ప్రత్యక్షత"; 1 తిమోతి 6:14); మరియు *he hemera kuriou* ("ప్రభువు దినము"; 2 థెస్స. 2:2) అని కూడా పిలువబడుతుంది. మరో విధంగా చెప్పాలంటే, ఆయన *parousia*, ఆయన *apokalupsis*, మరియు ఆయన *epiphaneia* ప్రభువు దినం *he hemera kuriou* కొరకు నియమింపబడియున్నాయి (1 కొరింథీ. 1:7, 8; 2 థెస్స. 2:1, 2, 8). [3]ప్రభువుతో కూడ ఉండడానికి వెళ్లేదానిని "ఆనంద పారవశ్యం" అనవచ్చు, కాని పౌలుకు మాత్రం ఏడు సంవత్సరాల కాలం కాదు, అది నిరంతరం ప్రభువుతో కూడ ఉండడం (1 థెస్స. 4:17). [4]Tertullian *On the Resurrection of the Flesh* 24. Alexander Roberts and James Donaldson, eds., *The Ante-Nicene Fathers: Translations of the Writings of the Fathers down to A.D. 325*, rev. and arr. A. Cleveland Coxe (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1957). [5] Tertullian *Apology* 32.

## ద్రాక్ష గానుగను త్రొక్కువాడు

## (యెషయా 63:1-6)


మెస్సీయాను గూర్చిన ప్రవచనాలు కొన్ని ఆయనను నలిగిన రెల్లును విరువని, లేక పొగరాజుచున్న ఒత్తిని ఆర్పని వానిగా సాధువుగా సూచిస్తుంటే, ఇతర ప్రవచనాలు బలమైన ఉగ్రత, కఠినమైన శిక్ష విధించేవాడైనట్టు చూపుతున్నాయి. యెషయా 63:1–6 ఆయన ఉగ్రతను గూర్చి ప్రవచిస్తూ, "ద్రాక్ష గానుగ త్రొక్కినవానిగా" చిత్రిస్తుంది:

> కోపముకలిగి జనములను త్రొక్కి వేసితిని ఆగ్రహపడి వారిని మత్తిల్ల జేసితిని వారి రక్తమును నేను పోసివేసితిని" (6 వ.).

శతాబ్దాల తరువాత, యోహాను రెండవ రాకడను గూర్చి వ్రాశాడు. అది యెషయా యొక్క ప్రవచనపు నెరవేర్పుగా కన్పిస్తుంది:

> మరియు పరలోకము తెరువబడియుండుట చూచితిని. అప్పుడదిగో తెల్లని గుర్రమొకటి కనబడెను. దానిమీద కూర్చుండి యున్నవాడు నమ్మకమైన వాడును సత్యవంతుడును అను నామముగలవాడు. ఆయన నీతిని బట్టి విమర్శ చేయుచు యుద్ధము జరిగించుచున్నాడు. ఆయన నేత్రములు అగ్ని జ్వాలలవంటివి, ఆయన శిరస్సుమీద అనేక కిరీటములుండెను. వ్రాయబడిన యొక నామము ఆయనకు కలదు, అది ఆయనకే గాని మరి ఎవనికిని తెలియదు; రక్తములో ముంచబడిన వస్త్రము ఆయన ధరించుకొని యుండెను. మరియు దేవుని వాక్యము అను నామము ఆయనకు పెట్టబడి యుండెను. పరలోకమందున్న సేనలు శుభ్రమైన తెల్లని నారబట్టలు ధరించుకొని తెల్లని గుర్రములెక్కి ఆయనను వెంబడించుచుండిరి. జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము బయలు వెడలుచున్నది. ఆయన ఇనుప దండముతో వారిని ఏలును. ఆయనే సర్వాధికారియగు దేవుని తీక్షణమైన ఉగ్రత అను మద్యపు తొట్టి త్రొక్కును. "రాజులకు రాజును ప్రభువులకు ప్రభువును" అను నామము ఆయన వస్త్రముల మీదను తొడ మీదను వ్రాయబడియున్నది (ప్రకటన 19:11–16 చూడు).

## యేసుక్రీస్తు కుమారుడైన దేవుడైయున్నట్టు చెప్పుకున్నాడు




సాక్షాధారంనుండి అంగీకరింపబడి తీర్మానాన్ని డిమాండ్ చేస్తుంది
అనే జోషి మెక్ డోవెల్ రచననుండి.